268) పాడి/ ఖరహరప్రియ

ప॥ నమ్మిన దిదివో నాపితురార్జిత- । మిమ్మహిఁ జూడరో యిది మీదిగాదు ॥

చ॥ నలినదళాక్షుని నామాంకితమే । నిలువున బాతిన నిధానము ।
కలకాలమిదే గాదెలకొలుచులు । నలుగడ నిదియే నాలుకరుచులు ॥

చ॥ శ్రీపతిరూపమె చింతించు తలపె । పైపై మాయింట భాగ్యములు ।
పూపల మిత్రులు బుత్త్రాదులిది । వైపగు మాకిదె వ్యవసాయములు ॥

చ॥ శ్రీవేంకటపతి సేవిదియొకటే । భావించు నాయుష్యభోష్యములు ।
కైవల్యపదవిదె కాయజసుఖమిదె । సావధానముల సంసారమిదే ॥